
వారి...
నిర్మాత
డి.ఆర్.నాయుడు
స్వర్ణగౌరి
దర్శకుడు
వై.ఆర్.స్వామి

శ్యామ్ ప్రసాద్ మూవీస్ వారి

స్వర్ణ గౌరి

—: తారాగణం :—

కాంతారావు	- కాళింగుడు & చంద్రశేఖర్	కృష్ణకుమారి	- గౌరి
సత్యనారాయణ	- శివుడు	సంధ్య	- పార్వతి
పద్మనాభం	- గణపతి	రాజశ్రీ	- మాలిని
వల్లం నరసింహారావు	- నారద	రమాదేవి	- చండి
కె. వి. యస్. శర్మ	- విప్రదాసు	లక్ష్మీదేవి	- గోమతి
ఉదయ్‌కుమార్	- ఇంద్రసేన మహారాజ	హేమలత	- రాణి ప్రియంవద
రాజబాబు	- హరి		

ఇంకా

వడ్లమాని విశ్వనాథం, జగ్గారావు, కాశీనాథ్, లక్ష్మయ్య చౌదరి, దేవకి,
ప్రవీణ, శేషగిరిరావు, శర్మ వగైరా......

కథా సంగ్రహము

కైలాసంలో పార్వతీ పరమేశ్వరుల కొలువుకూటంలో మాలిని అనే అప్సరాంగన తననాట్య కౌశల్యాన్ని ప్రదర్శించి ఉమామహేశ్వరుల మెప్పును పొందుతుంది. అదే సమయంలో పరమేశ్వరుని శిరోభాగాన నివసించే స్వర్ణకాళింగుడనే సర్పరాజు వీణను మేళవించి ఆపాతమధురంగా శివగానం చేసి దేవదేవుని దీవెనలు పొందుతాడు.

కాళింగుని గానమాధుర్యాన్ని చవిచూచిన మాలిని అతని ప్రణయమాధుర్యాన్నికూడా ఆస్వాదించాలని ఆశిస్తుంది; కాని కాళింగుడామెకోరికను నిరాకరిస్తాడు. తిరస్కరింపబడ్డ మాలిని అతణ్ణి పదభ్రష్టుణ్ణి చేస్తానని పంతంబడుతుంది. ఆపంతానికి వంతపాడతాడు అదేసమయంలో వచ్చిన నారదుడు.

ఇలావుండగా ఒకనాడు గౌరీ శంకరులు తమ ఏకాంత మందిరంలో పాచికలాట ఆడతారు.ఆఆటలో పరమేశ్వరుడు సంపూర్ణంగా ఓడిపోతాడు. విజయాన్ని పొందిన భవాని ఆనందోద్రేకంలో విరగబడినవ్వుతుంది. అది పరాభవంగా భావించిన రుద్రుడు క్రుద్ధుడై అక్కడనుంచి వెళ్ళిపోతాడు. ఈసంఘటన కళ్ళారా చూసినకాళింగుడు పొరపాటున నందితో చెప్పేస్తాడు. అక్కడేవున్న మాలిని వీరి సంభాషణ పొంచి వింటుంది. అదే తగిన సమయమని పరమేశ్వరుని ఓటమిని కాళింగుని పేరుతో ప్రపంచమ ప్రచారం చేయిస్తుంది. తమరహస్యాన్ని వెల్లడించాడన్న కోప కాళింగుని భూలోకంలో జన్మించమని శపిస్తాడు శంకరుడు; కాళింగుని మొరవిని, కరుణతో తనశాపాన్ని ఇరవైఅయిదు సంవత్సరా పరిమితం చేస్తాడు. తత్ఫలితంగా కాళింగుడు భూలోకంలో మణి సామ్రాజ్యాన్ని పరిపాలించే ఇంద్రసేన మహారాజుకు పుత్రుడ జన్మించి చంద్రశేఖరుడనే పేరుతో పెరిగి పెద్దవాడవుతాడు.

నదీ తీరానికి విహారానికి వెళ్ళిన చంద్రశేఖరుడు గౌరి అనే అప యుని చూసి సమ్మోహితుడౌతాడు. గౌరికూడా చంద్రశేఖరుని మాధుర్యానికి పరవశం చెందుతుంది. క్రమేపీ వారి ప్రణయంకూడా దినాభివృద్ధి పొందుతుంది.

కాని గౌరిని ఒక ముసలివానికిచ్చి పెళ్ళి చెయ్యడానికి నిశ్చ చేస్తుంది గౌరి సవతితల్లి చండి. సవతితల్లి పెట్టే బాధలు భరిస్తూ దు ఖండంగా బ్రతుకుతూ ఉంటుంది గౌరి. ఒకనాడు నారదుడు మ వేషంలో వచ్చి గౌరిని పార్వతీదేవి పూజ చేయమని చెప్తాడు. ఆ

గౌరి నియమనిష్ఠలతో జగదీశ్వరిని ఆరాధిస్తుంది. ఆ రాత్రి నారదుడు
ఆత్మను తనతోబాటు కైలాసానికి తీసుకువెళ్తాడు. గౌరి గానమాధు
న్ని మెచ్చుకున్న పరమేశ్వరి గౌరిమెడలో విజయచిహ్నంగా పుష్ప
ం వేస్తూ 'దీర్ఘసుమంగళీభవ' అని దీవిస్తుంది.

చంద్రశేఖరుడు తనప్రణయవృత్తాంతాన్ని తల్లితోచెప్పి గౌరితో
హానికి ఏర్పాట్లు చేయించమంటాడు. పరమేశ్వరునిద్వారా తన
ారుడు అల్పాయువని తెలుసుకొన్న మహారాణి ఇంకో స్త్రీ జీవితం
నం చెయ్యడానికి అంగీకరించలేకపోతుంది. కాని అదేసమయంలో
డికి వచ్చిన నారదుడు ఆమెను బోధపరచి గౌరీచంద్రశేఖరుల పెళ్ళి
యం చేయిస్తాడు. వివాహం జరిగిపోతుంది.

ఇదంతా నారదునిద్వారా తెలుసుకున్న మాలిని చంద్రశేఖరుని
తం నాశనంచేస్తానని ప్రతిజ్ఞచేస్తుంది - బయలుదేరుతుంది.

ప్రేమించిన వానినే పెళ్ళిచేసుకున్నందుకు గౌరి అమితానందాన్ని
ందుతుంది. శోభనపు పెళ్ళికూతురుగా అలంకరింపబడ్డ గౌరి అత్తగారి
ర్వాదం పొందాలని వెళ్తుంది. కాని అక్కడ పిడుగులాంటి వార్త
ుంది. తనభర్త అల్పాయువని, ఇరవైఅయిదు సంవత్సరాలు మాత్రమే
స్తాడని తెలుసుకుని మూర్ఛపోతుంది.

ఆరాత్రే మాలిని చంద్రశేఖరుని తనలోకానికి తీసుకుపోయి బంధిస్తుంది. తన మాయాప్రభావంవల్ల గౌరిని వ్యభిచారిణిగా నిరూపించి ఆమెను దేశబహిష్కారం చేయిస్తుంది.

“భర్త అల్పాయువు; భార్యదీర్ఘసుమంగళి” ఈ విడ్డూరం ఎక్కడైనా ఉందా స్వామీ అంటూ శంకరుణ్ణి ప్రశ్నిస్తాడు నారదుడు. నారదునిద్వారా కథంతావిని జరిగిన పొరపాట్లు తెలుసుకుంటారు పార్వతీ పరమేశ్వరులు. కాని పరమేశ్వరుడు శాపాన్ని మార్చడానికి వీల్లేదంటాడు. పరమేశ్వరి తనిచ్చిన వరం తిరిగి పుచ్చుకోవడం అసాధ్యం అంటుంది. చివరికి యిద్దరి కిద్దరూ చూద్దాం అంటే చూద్దాం అంటూ పట్టుపట్టి కూర్చుంటారు. ఆదిదంపతుల మధ్య అంతఃకలహం సృష్టించి చల్లగా అక్కడనుండి తప్పుకుంటాడు నారదుడు.

పార్వతీ పరమేశ్వరులలో ఎవరి పంతం నెగ్గుతుంది ? ... మాలిని చేత బంధించబడ్డ చంద్రశేఖరుడు విముక్తుడెలా అవుతాడు? ... అడవులో అలమటిస్తున్న గౌరి తనశీలాన్ని ఎలాఋజువు చేసుకోగలుగుతుంది? ... తన భర్తను ఎలాబ్రతికించుకోగలుగుతుంది ? ...... ఇంతనాటకం ఆడడానికి నారదునికి ఏమిటిసంబంధం ? ......

పై సమస్యలకు సమాధానాలు తెలియాలంటే... కథ సంపూర్ణంగా వెండితెరపై చూచి ఆనందించండి !

పాటలు

[నృత్యగీతం] మాళిని & కాళింగుడు పాడినది:- శ్రీమతి సుశీల & పి. బి. శ్రీనివాస్

శ్లోకం :- ఓంకార నాద స్వరూపా !
బాలేందు - భూషణ కలాపా !
నిగమ - భువన దీపా !
నటరాజా... ! - నమామి !

రసమయ జీవన - దీనావనా !
త్రిభువన పాలన - లీలా కేళీచణ ! || రసమయ ||

1. శైల జాతా ! పరిణయ వేళా !
రాగ వైభవ లీలా !
ఆ విభవమే ...
మా కభయమై ...
వరదాన మీయవలె - దేవా ! || రసమయ ||

2. బాళి మీరా - పడతిని జేరి
భావకేళిని దేలే ...
మీ కరములే ...
శుభకరములై
జగమేలే - దీవెనలు - గావా ... ? || రసమయ ||

2. నారదుడు పాడినది : శ్రీ బాలమురళి

జయ - జయ - నారాయణ !
ప్రభో ! పావన !
హేలీలా ! వినోదా !
ముకుందా ! ||

(1) జనన మరణాల - చదరంగమందు
జనులే - పావులట !
రాగద్వేషాల - నడిపింతువంట !
భళిరా ! నీ ఆట ! ||

(2) అన్నీ చూపించి - అహమెంతో పెంచీ !
భ్రమలోఁ ముంచెదవు !
దారి కనలేక వెతజెందు వేళా !
నీవే బ్రోచెదవు ... ! ||

3. పద్యం గౌరి పాడినది:- శ్రీమతి

తే॥ గీ॥ కలికి తాగుండె కాలుని కరుగజేసి
విధికి నెదురాడి మృతుడైన విభుని; లబ్ధ
జీవితునిజేసి; వరముల చేతదాల్చి
తరలె సావిత్రి తన సతీధర్మమహిమ !

కం॥ తన మగని, నత్తమామల
జననీ జనకులను, దన్ను, సకలకులంబున్
ఘనముగ సముద్ధరించెను
జనవర ! సావిత్రి ! ధర్మచరితము వింటే !

(శ్రీమదాంధ్ర మహాభారతము)

చంద్రశేఖరుడు పాడినది :- శ్రీ పి. బి. శ్రీనివాస్

రావే...! నా చెలియా !
నీ కులుకు - కులుకు - కులుకులతో !
లే వయసు - సొగసు - నడకలతో !
రావే...! నా చెలియా... !!

రాగభోగాల - మోహినివే !
సరస శృంగార - వాహినివే !
నిత్య నూతన - యౌవ్వనివే !

విలాసములోనా !
వికాసములోనా !
ఇల నీకు సరిసాటి వేరెవ్వరే ? ॥ రావే ॥

నీలిమేఘాలె - ముంగురులు !
కలువ అందాలె - నీ కనులు
పాల వెన్నెల - పరువాలు !

వరాల జగాన !
వరించినదాన !
కరుణించి - ఒకసారి - రారాదటే ! ॥ రావే ॥

(3) మానమీ వేళ - కూడదులే !
మనసుదోచేవు - వీడనులే !
తెలిసె నీకథ - వివరాలే !

అహా ! అలివేణి !
బలే ! వనరాణి !
తొలినాటి - చెలిరూపు - నీవేనటే !

రావే ! నా చెలియా !

5. గౌరి పాడినది :- శ్రీమతి జానకి

సాకి :- విమలమైన - కొలనులోన !
అలల - కలకలమేల ?
మరులు - తెలియని - మనసులోన !
కలల - కలవరమేలా ? ...

మనసేలా ? ... ఈవేళా ? ... రాగాలా తేలేను ?
ఆవన్నె కాని - చిన్నెలేవో - కవ్వించేను ॥ మనసేలా ॥

(1) గాలిసోతే - విరిబాలవోలె !
పరవశానా - నామేను తూలె !
మేళవించీ - అనురాగాలే !

హాయిగా - తీయగా !
మధుర గీతాలు - పాడేను !
ఆవన్నె కాని - చిన్నె లేవో - కవ్వించేను. ‖ మనసేలా ‖

(2) తావులీనే - సుమవాటిలోనా !
తరలిపోయే - సెలయేటిపైనా !
వానిలీలా - కనిపించ నేలా !
కన్నులా ! వెన్నెలై !
మెరసి - మెఱుపల్లె - డాగేను !
ఆవన్నె కాని - చిన్నె లేవో - కవ్వించేను ‖ మనసేలా ‖

(3) సొగసులోనా - నెలరాజు తీరు !
సోయగాలా - రాయంచ సౌరు !
తీవెలారా ! ... కన్నార నీరు ?
ఆమనీ ! - ఆతని !
వైనమేదైన - విన్నావ ?
ఆవన్నె కాని - చిన్నె లేవో - కవ్వించేను ‖ మనసేలా ‖

౬. [యుగళగీతం] కలువ & చంద్రుడు పాడినది : జానకి & పి. బి. శ్రీనివాస్

కలువ :- వేయి రేకుల విరిసి - వేచియున్నానోయి !
తీయ తేనియ వలపు - దాచుకోలేనోయి !
ఈ అలల సంకెలల - వదలి రాలేనోయి !
కరుణించి నీవైన కదలిరావోయి ... !
రావో ! జాబిలీ !
చిన్నారి - కన్నెనోయి !
కన్నారా - చూడవోయి !
ఈ రేయి - ఈ హాయి - మనదేనోయి ! ‖ రా

చంద్రుడు :- ఓహో ! ప్రేయసీ !
అందాల - ప్రేమరాసీ !
అందివే - మోహాసరసి !
ఈ రేయి - ఈ హాయి ! మనదే కాదే ‖ ఓహో ప్రే

1. కలు :- ఈ మాటలన్ని - తొలినాటివేమో ?
మారేను - నీ అనురాగమే !

చంద్రు :- తారా పథాన - చెలులెందరున్నా
కోరేను - నీ సురభోగమే !
అలుకేల - చూడవే !
అలరించి - ఆడవే !
ఈ రేయి - ఈ హాయి - మనదే కాదే ‖ ఓహో

చంద్రుడు :- రతనాలు రాలే - చిఱునవ్వు చాలే !

లాలించవే - నవమోహినీ !

...ని :- సరి సాటిలేనీ - మన ప్రేమగాథా !

చిలికించులే - రసవాహినీ !

పాలించె - రాజులే !

ఫలియించె - పూజలే !

ఈ రేయి - ఈ హాయి - మనదేనోయి ! ...

రావో జాబిలీ ! ...

...డు :- ఓహో ! ప్రేయసీ !

గౌరి — పాడినది :- శ్రీమతి జానకి, శ్రీ చిత్తరంజన్

జయమీవే ! జగదీశ్వరీ !

కావ్యగాన - కళాసాగరీ ! ||జయమీవే||

(1) పదముల వెలసే - అయుతాళాలు !

నీ కథలే - మధురగీతాలు .... !

తరహోసాలె - తరాల - స్వరాలు !

నాదమూ !

వేదము ! నీవెలే .... || జయమీవే ||

(2) నీ చరణములే - నమ్మినదానా !

నీదానా ! దయార్థిని గానా ?

చిలుకగరాదే - నీ జాలివానా !

మాతా ! మంగళ ! దేవివే ! || జయమీవే ||

8 పద్యం - నారదుడు — పాడినది :- శ్రీబాలమురళీకృష్ణ

సీ|| పాలించు ప్రభువుల ! పసిపాపలనుజేసి

మన్నించె ననసూయ ! మహిమ వెలయ !

అనలుని సాక్షిగా ! తనశీలమును చాటి

తరియించె పరిపూతచరిత సీత !

ముల్లోకములు మెచ్చి ! మునిశాపమును ద్రిప్పి !

సూర్యోదయము నాపె ! సుదతి సుమతి !

కర్కోటకుండైన కాలుని మెప్పించి !

విధివ్రాతఁ మార్చె సావిత్రి ధాత్రి !

తే|| గీ|| కరుణఁ లాలించి, పాలించు కల్పవల్లి !

లోకములమించు, ప్రళయ కల్లోలవీచి !

తరుణి సాధించలేనిది ధరణి గలదె ?

ప్రణవ పావన రూపిణి ! సదతి కాదే ?

9. గౌరి — పాడినది :- శ్రీమతి జానకి

ఆశలన్నీ - కలబోసి నేను !

కలలు కన్నాను ! ... నాలో ... || ఆశలన్నీ ||

(1) అనురాగాలా - లతలల్లితినే ... !
ప్రియమాధవుని - జత జేసితినే ... !
నవవసంతమే - వెలసెనే ...
పూలు పూచి - వికసించువేళ ... !
గాలి వీచేనే ... ॥ ఆశలన్నీ ॥

(2) హరివిల్లుగనీ ! ఆశించితినే
అది అందెననీ ! మది మురిసితినే !
విధి విలాసమే ! ఎరుగనే
మధురమైన ! కల, చెదరిపోయే ॥
కనులు - తెరచానే ... !
కథగా - మారేనే ... !

10 మాలిని & బృందం - పాడినది:- శ్రీమతి జానకి & కోరస్

మాలిని :- రవ్వ - చాలించరా ! ఓ పరాను కాడా !
నవ్వు - నవ్వించరా !
మరుడు - కవ్వించెరా !
మరులు - కురిపించెరా !
మోహమే - మించెరా !
మాన మింకేల ? రారా ! ॥ రవ్వ ॥

బృందం :- కాముని పండుగలీలా !
ప్రేమలు పండే వేళా ! ॥ రవ్వ ॥

మాలిని :- రాగనిలయము ! జవరాలి అధరము !
భోగాల తేలగ రారా ! మారా ! ధీరా !

బృందం :- సురలకు దొరకని ! వరమిది గనరా !
మారసుందరా !... ఓ మార సుందరా !

మాలిని :- కోరుకున్నదీ !
చేరువైనదీ !
ఈ చిన్నదీ... !

మాలిని :- కన్నెతరుగని - పరువాల చెలిగని !
కన్నెడ చేసెద వేలా ? ఏలా ? మేలా ?

బృందం :- సొగసరి, గడసరి - ఓ మగరాయా !
పంత మేలరా ! ఓ చెంతజేరరా !

మాలిని :- పొందుగూడరా !
విందు సేయరా !
రా... రా... దొరా !

11. గా 8 పాడినది :- శ్రీమతి

దయ గనుమా !
మొర వినుమా !
పతిని - కాపాడవమ్మా ! భవానీ !
బ్రతుకు - పండించుమా !

(1) అనురాగాన - విషాద - నిషాదం !
విధియించే - విధాత - వియోగం !
విభుతో - యెడబాసె !
జగమెల్ల - శోకాన !
మిగిలె కన్నీటివానా ! - జగానా !
తనువు - నాకేలనే .... ? || దయ

(2) చంద్రుడు లేక - చరించదు కలువ !
విభు నీ డీ - తరించునె - ? చెలువ !
ఇదె నీ చరణాల !
నా జీవ సుమమే !
అరణ మర్పింతునమ్మా ! విరాణా !
తల్లిని కాపాడుమా ! || దయ ||

నారదుడు - పాడినది :- శ్రీ బాలమురళీకృష్ణ

జయ - జయ - నారాయణా !
ప్రభో ! పావనా !
హే ! లీలా వినోదా !
మాతుందా ! || జయ ||

(1) జ్ఞాన ధనులైన - దేవాదులైనా !
కనరే నీ మాయా !
అంతు తెలియని - ఈ వింతలన్నీ
నీకే తగునయ్యా ! || జయ ||

గౌరి - పాడినవారు :- శ్రీమతి జానకి

న్యాయం మారిందా ! జగతిని
ధర్మం - మారిందా ?
చల్లని తల్లీ
సన్నిధిలోనే
మోసం జరిగిందా ?
మొరాలించి బ్రోచేదేవి -
మానం పూనిందా ? || న్యాయం ||

నీచరణమంటి - నీశరణమంటి - మది నిన్నె నమ్ముకుంటినే !
భక్తాళి వెంట - నీవుందువంట - కథలెన్నో - మున్ను వింటినే !
కథలన్నీ మారేనా ?
నీహృదయం - ఇంతేనా ?
మొరాలించి - బ్రోచేదేవి - మానంపూనిందా ! || న్యాయం ||

పతి పీఠాని రతిలోన - బంగరు దానసేని !

కలనైనను పరచింతన - తలపయుంగు చేనీ !

మనుష్య జంతువుల నిలిచే - పరదేవత వేనీ !

నా నాథుని కావు మిదే - నీపై ఆనా !

ఆన యిదే జననీ !

ఆలించవే ! భవానీ !

భుగ - భుగ - భుగమని - ప్రళయకీలలే ప్రజ్వలించనీ !

తరులు, గిరులు, భువనాలే లయమ్మై ధరణి క్రుంగిపోనీ !

నదీ నదాలే పొంగి లోకముల్ - నాశనమ్ము కానీ

బిరాన నా పతినీ !

దరి చేర్చవె ఓ జననీ !

చండ ముండ దైత్యాళిమర్దని ! శుంభ నిశుంభ నిషూదని !

కదలవేల జననీ ! జననీ ! జననీ !

సురలు : పాహిమాం ! పాహిమాం ! పాహిమాం ! ప్రభో !

పాహిమాం ! పాహిమాం ! గిరిజావిభో !

నమో ! ప్రమథగణ హృదయరంజనా ! నమో ! పంచవదనా !

నమో ! నమో ! గజదైత్యభంజనా ! నమో ! దయాసదనా !

పురహార - శంకర - భక్తవశంకర ! పరమదయాకర నమో ! నమో

శైలనాథ ! గిరిజార్చితపాదా ! ప్రసీద ! ప్రసీద ! ప్రసీద ! ప్రసీ

సాంకేతిక నిపుణులు

కథ, మాటలు, పాటలు : వీటూరి
ఛాయాగ్రహణం : ఆర్. మధు
శబ్దగ్రహణం : మోహన్, సుందరం నాగేశ్వరన్
సంగీతం : యమ్. వెంకట్రాజు
కళ : సయ్యద్ అహ్మద్
నృత్యం : వేణుగోపాల్
ఎడిటింగ్ : ఎస్. పి. యస్. కృష్ణ, జి. భోజారావు
దుస్తులు : బి. అప్పారావు
మేకప్ : వీర్రాజు, మాధవయ్య, రాజగోపాల్, సుబ్బన్న
స్టిల్స్ : కె. భక్తవత్సలం
పబ్లిసిటీ : ఆర్ట్సు అండ్ కాయ్, గోటేటి శ్రీరామారావు

ప్లేబేక్ : S. జానకి, P. B. శ్రీనివాస్, P. సుశీల, చిత్తరంజన్ & M. బాలమురళీకృష్ణ

సహకార దర్శకుడు : ప్రకాశరావ్
ప్రొడక్షన్-ఇన్-చార్జి : M. నరశింహులు చెట్టి యార్
ప్రొడక్షన్ మేనేజర్సు : పి. వీరయ్య, మహమ్మదాలీ

స్టూడియో :
గోల్డెన్ సినీ స్టూడియోస్.

నిర్మాత : **డి. ఆర్. నాయుడు.**
దర్శకత్వం : **వై. ఆర్. స్వామి, M.A.**

నైజాం జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు :
జగత్ పిక్చర్స్
రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్.

ప్రీమియర్ ప్రింటర్స్, విజయవాడ-2.